క్లుప్తంగా

రాములోరి అక్షింతల పంపిణీ



పిల్లల మర్రి అగ్రహారంలో అక్షింతలతో ఉపేంద్ర మహిళా మండలి సభ్యులు

ఆకివీడు: అయోధ్య రాములోరి ఆలయం నుంచి తీసుకొచ్చిన అక్షింతల్ని స్థానిక ఆలయాల్లో పూజలు చేసి మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక పిల్లల మర్రి అగ్రహారం వద్ద ఉపేంద్ర మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు రాములోరి అక్షింతల్ని పలు వీధుల్లో పంపిణీ చేశారు. దీంతో సీతారాములోరి ఆశీస్సులు తమకు అందినట్లుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపేంద్ర మహిళా మండలి ప్రతినిధులు ఓలేటి విజయ, రాధ, ముత్యాల లక్ష్మీ దుర్గ, నేరెళ్ల ఆదిలక్ష్మి, ప్రవీణ, బింగుమళ్ల కుమారి, గుర్రం సుబ్బలక్ష్మి, అర్చకులు మొవ్వా సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. అక్షింతల్ని పట్టణంలోని ప్రజలకు పంపిణీ చేస్తున్నారు.

కౌలు రైతుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కౌలురైతుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు

భీమవరం: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం న్యూఇయర్ క్యాలెండర్‌ను జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కౌలురైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతోన్న ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం అని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామాంజనేయులు, కె.సుబ్బరాజు, నాయకులు బి.శ్రీనివాసరావు, సిహెచ్. వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నెట్ బాల్ పోటీలకు సీఎస్ఎన్ విద్యార్థి ఎంపిక



నెట్ బాల్ పోటీలకు ఎంపికైన దుర్గా ప్రసాద్‌ను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే 67వ నెట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు స్థానిక డాక్టర్ సీఎస్ఎన్ విద్యార్థి టి.దుర్గా ప్రసాద్ (సీఈసీ ద్వితీయ సంవత్సరం) ఎంపికయ్యాడని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ సలీం ఖాన్ తెలిపారు. ఇటీవల నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 నెట్ బాల్ పోటీల్లో పశ్చిమగోదావరి జిల్లా బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించగా, ఆ జట్టులో దుర్గాప్రసాద్ జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడని పేర్కొన్నారు. దుర్గాప్రసాద్‌ను పీడీ దావూద్ ఖాన్, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ చీడే సత్యనారాయణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారని వివరించారు.

బర్ధన్ ఆశయ సాధనకు కృషి

భీమవరం: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ 8వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఆ పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.భీమారావు సూచించారు. భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.

క్రీడాకారులకు ఆర్థిక సాయం

భీమవరం: మల్లఖంబ్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి ఐదు రోజుల పాటు మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో నిర్వహించే పోటీలకు భీమవరం పట్టణంలోని చింతలపాటి బాపిరాజు మెమోరియల్ హైస్కూల్, డీఎన్నార్ కళాశాలకు చెందిన విద్యార్థులు 14 మంది రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వారిని ప్రోత్సహించేందుకు ఫౌండేషన్ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు మంగళవారం ఈ సాయం టీమ్ కోచ్ జీపీసీ శేఖర్‌రాజుకు అందజేశారు.

వ్యభిచార గృహంపై దాడి

పాలకోడేరు: పెన్నాడ గ్రామంలోని ఎఫ్‌సీ రోడ్డు లే ఔట్ సమీపంలోని వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై భీమవరం టు టౌన్ సీఐ జి.శ్రీనివాస్ తన సిబ్బంది తో మంగళవారం దాడి చేశారు. ఇద్దరు యజమానులను, అయిదుగురు విటులను అరెస్ట్ చేసి, భీమవరం కోర్టులో హాజరు పర్చినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ లక్ష్యం

డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్



ఆకివీడు: సిద్ధాపురంలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్



కాళ్ల : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న నాగరాజు

ఆకివీడు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆకివీడు మండలం సిద్ధాపురం గ్రామ సచివాలయంలో ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యానికి, ఆసుపత్రుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారని చెప్పారు. ఆరోగ్య సురక్ష మొదట విడత సిద్ధాపురం గ్రామంలో 1,461 పరీక్షలు నిర్వహించారని, ముగ్గురి గుండెకి స్టంట్ వేశారని, ముగ్గురికి చెవి శస్త్రచికిత్సలు, ఇద్దరికి కంటి ఆపరేషన్లు చేశారని, మరో ముగ్గురికి కార్పొరేట్ వైద్యం అందజేశారని వివరించారు. కార్యక్రమాన్ని ట్రైనీ జేసీ సంగీత్ మాథుర్, రాష్ట్ర అర్బన్ హెల్త్ మిషన్ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ విజయలక్ష్మి సందర్శించారు. సర్పంచ్ చిగురుపాటి చిట్టిబాబు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్ర మంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను), ఉపసర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఎంపీటీసీ కిల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి రోహిణి, భూపతిరాజు కృష్ణంరాజు (బుజ్జి), గణపతి, ప్రకాష్, తోట శివాజీ, త్రిసభ్య కమిటీ ఛైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వ్యవసాయసలహా కమిటీ ఛైర్మన్ నంద్యాల సీతారామయ్య, ఎస్కే హుస్సేన్, గురువెల్లి రఘుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

కాళ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఒక వరమని ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు అన్నారు. బొండాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం గ్రామ సర్పంచ్ మన్నే వరలక్ష్మి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగన్ ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సద్వినియోగించుకోవాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగొళ్ల సోమేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందన్నారు. డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపులు నెలలో రెండు చొప్పున నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ క్యాంపులో స్పెషలిస్ట్ వైద్యులు సింతియ ఆనంద్, స్త్రీ వైద్య నిపుణులు, జనరల్ సర్జన్ సత్యానంద్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కరుణ సాగర్‌లు రోగులకు పరీక్షలు చేసి వైద్యం అందించారు. కార్యక్రమంలో ఉండి ఏఎంసీ మాజీ ఛైర్మన్ మన్నే నాగరాజు, కందుల హనుమ, పెనుమత్స రంగరాజు, మండపాటి రవి, కట్టా వెంకటరావు, వైఎస్సార్ సీపీ శ్రేణులు, కాళ్ల వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

పాలకోడేరు: ప్రజల వద్దకే వైద్యం పూర్తి స్థాయిలో అందించే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్టు పాలకోడేరు ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటి రాజు) తెలిపారు. పాలకోడేరు మండల వైద్యాధికారి సీహెచ్ రంగంనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం పాలకోడేరులో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 క్యాంప్‌ను ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. సుమారు 300 మంది రోగులు వైద్య సేవలు పొందారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉపసర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలి

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చి వైద్యాన్ని ప్రతి ఇంటి గడపకే చేర్చుతున్నారని ఎంపీడీఓ కె. వెంకటలక్ష్మి అన్నారు. భీమవరం మండలం తాడేరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ పేదలు ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 104 వాహనం ద్వారా 14 రకాల టెస్టులు, 108 ద్వారా ప్రమాదాలు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించడమే కాకుండా హై రిస్క్ వ్యాధి గ్రస్తులకు ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రోగులను గుర్తించి ఖరీదైన వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఈ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు దయామణి, ఈశ్వర్ చంద్ర, డాక్టర్ సురేష్, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పాలకోడేరు : సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ చంటి రాజు



భీమవరం అర్బన్ : తాడేరులో వైద్య పరీక్ష చేస్తున్న డాక్టర్ దయామణి



భీమవరం అర్బన్ : వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన స్టాల్స్

సంక్షేమ పథకాలతో ఆర్థిక స్థిరత్వం



ఆకివీడు: పెదకాపవరంలో వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న పీవీఎల్



కాళ్ల : పింఛను పంపిణీ చేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్



ఉండి : మహదేవపట్నంలో లబ్ధిదారులతో డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్

డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్

ఆకివీడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న నవరత్న పథకాలతో పేద, మధ్య తరగతి, బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఆర్థికంగా స్థిరపడుతున్నారని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆకివీడు మండలం పెదకాపవరం, ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పీవీఎల్ మాట్లాడుతూ సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో లక్షల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు వెచ్చించారని వివరించారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, నాడు - నేడులో పాఠశాలల అభివృద్ధి, వంటి ఎన్నో పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. రూ.3 వేలు పింఛన్ కొనసాగాలన్నా, సంక్షేమ పథకాలు అమలుకావాలన్నా మళ్లీ జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని పీవీఎల్ స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను), సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, కఠారి రామకృష్ణ, కేశవరావు, పాతపాటి శ్రీనివాసరాజు, షఢక్, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ ఛైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, కేశిరెడ్డి మురళి, అంబటి రమేష్, శిరపు శ్రీనివాస్, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులకు అండగా సీఎం జగన్

కాళ్ల: అర్హులందరికీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ ఆయన మాట్లాడారు. సీఎం జగన్ ఇచ్చిన హామీ ప్రకారం రూ.2750గా ఉన్న పింఛను రూ.3000కు పెంచి అందిస్తున్నారని తెలిపారు. కాళ్ల మండలంలో 9,118 మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి నెల మొదటి రోజే తెల్లవారకముందే లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారని చెప్పారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందని వివరించారు. గత ప్రభుత్వంలో పింఛన్ పొందాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఎన్నికలు దగ్గర పడడంతో టీడీపీ, జనసేన పార్టీలు అమలు చేయలేని హామీలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయని ఆరోపించారు. ప్రజలకు మంచి చేస్తోన్న వారినే గెలిపించాలని ప్రజలను కోరారు. ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేసి పీవీఎల్ నరసింహారావు గెలిపించుకోవాలని ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరారావు కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్ రూ.3000 చొప్పున అందజేశారు. కాళ్ల సొసైటీ అధ్యక్షుడు సుంకర భోగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గణేశ్నరాంబాబు, గ్రామ సర్పంచ్ బందా విజయ, వీరమల్లు బోసు, ఎంపీటీసీ సభ్యులు చిన్నాపరపు రాంబాబు, సత్యవతి, గుర్రం బెనహర్, మాదాసు అబ్బులు, వడ్డికాసులు, గంట బాలు, కృపావరం, వంటబత్తిన శేఖర్, అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేసిన సీఎం జగన్

ఉండి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.2750 పింఛన్ రూ.3 వేలకు పెంచి ఇస్తున్నారని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం ఆయన ఉండి మండలం మహదేవపట్నంలో వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో పీవీఎల్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు మంచిచేసే వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం పీవీఎల్ గ్రామంలోని మహదేవపట్నం - చిలుకూరు ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఉండి రోడ్డు నుంచి మహదేవపట్నం వరకు రూ.2 కోట్లతో రెండు కిలో మీటర్లు, చిలుకూరు రోడ్డుకు రూ.కోటితో పనులు ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ఇందులో 300 మీటర్ల సీసీ రోడ్డు కూడా ఉందని అన్నారు. నియోజకవర్గంలో మంజూరైన పలురోడ్ల నిర్మాణం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఏఎంసీ ఛైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, చిలుకూరు సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైస్ ఎంపీపీ గుత్తుల కనకదుర్గ, వేగేశ్న రాంబాబు రాజు, రూరల్ బ్యాంక్ ఛైర్మన్ పేరిచెర్ల సూర్యనారాయణరాజు, పస్తుల నారాయణ, బాలం తులసి, కడలి శ్రీనివాస్, కలవల కంచవర్ధన్ రాయుడు, సుంకర సింగినాయుడు, బొక్కా శ్రీను, సుంకర శివ, గంటా కృష్ణ, దంపబోయిన భానుప్రసాద్, జి.సుందర్‌కుమార్, సిద్దయ్య, గుత్తుల కృష్ణ, గుండా బత్తుల సుబ్బారావు, గలావిల్లి ధనుంజయ, రాయి సతీష్, ఆర్‌కే తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



34వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. 34వ వార్డులో రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం పార్టీ వార్డు ఇన్‌చార్జి ముదునూరి సుబ్బరాజు, అడపా దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే ఆవిష్కరించారు. భోగయ్య మాట్లాడుతూ హామీలు అమలుచేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు కామన నాగేశ్వరరావు, రేవూరి గోగురాజు, గంటా సుందర్‌కుమార్, ఏఎస్ రాజు, చెన్ను చంటి, యండమూరి సతీష్, ఎ.బాబ్జి, పాలపర్తి జోనా, ఇంటి సత్యనారాయణ, కాకనుబోయిన వెంకటరమణ, మెట్ట మురళి, కైలా పాండు రంగారావు, రుద్రరాజు రామకృష్ణవర్మ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ద్వారా రైతులకు విస్తృత సేవలు



కలవపూడి సొసైటీలో క్యాలెండర్, బ్యాగులను ఆవిష్కరించిన సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు

కాళ్ల: సొసైటీ ద్వారా రైతులకు, సంఘ సభ్యులకు విస్తృత సేవలు అందిస్తున్నట్టు కలవపూడి సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ బర్రె గంటయ్య, జిల్లా ఆక్వా సలహా మండలి సభ్యులు, సొసైటీ సభ్యులు పెన్మెత్స దుర్గాప్రసాదరాజు తెలిపారు. కలవపూడి సొసైటీలో మంగళవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు సంఘ సభ్యులకు, రైతులకు, గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏటా సంఘం పరిధిలోని రైతులకు సంఘ సభ్యులకు ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా డైరీలు, క్యాలెండర్లు, బ్యాగులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు ప్రోత్సాహంతో సంఘం పరిధిలో రైతులకు మరిన్ని సేవలు అందించగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాగులు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ సీఈఓ కనుమూరి నరసింహరాజు, సభ్యురాలు యాళ్ల నందమ్మ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



వెంపలో పశువులకు వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ పుండరీబాబు

భీమవరం అర్బన్: పశువులకు సోకే గాలి కుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారి పి.పుండరీబాబు అన్నారు. భీమవరం వెంపలో పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్‌లు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుండరీబాబు మాట్లాడుతూ గాలి కుంటు వైరస్ జనవరి నుంచి ఏప్రియల్ వరకు సోకుతుందని, ఈ వ్యాధి వల్ల పశువులు కాళ్ల గిట్టలు విడిపోవడం, తీవ్ర జ్వరంతో బాధపడుతూ మేత తినడం నిలిపివేయడం, పాల దిగుబడి తగ్గిపోవడం, పొదుగు వద్ద వాపు వస్తుందని వివరించారు. చూడి పశువులు ఈ వ్యాధి సోకితే ఈసుకుపోతాయన్నారు. 45 ఆవులకు, 270 గేదెలకు ఉచితంగా వ్యాక్సిన్ వేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి-2 మౌర్య సత్యేంద్ర, పశు వైద్య సిబ్బంది, పశు పెంపకం దారులు, రైతులు పాల్గొన్నారు.

నేడు శ్రీరామపురంలో

శ్రీరామపురంలో పశువులకు సోకకుండా గాలి కుంటు వ్యాధి వ్యాక్సిన్ వేయనున్నట్టు పుండరీబాబు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సిబ్బంది వ్యాక్సిన్లు వేస్తారని పశువులను మేతకు వదలకుండా ఉంచాలని రైతులను కోరారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఉండి: వ్యక్తి పురుగుల మందు తాగి మృతి చెందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఉండి మండలం యండగండి రాయిపేటకు చెందిన అడపా సత్యనారాయణ (47) అనే వ్యక్తి గ్రామంలో పండ్ల దుకాణం నడుపుతూ జీవిస్తున్నాడు. ఈ నెల 1న తాగిన మైకంలో అర్ధరాత్రి ఇంటికి తిరిగి వచ్చాడు. మంగళవారం ఉదయం వాంతులు చేసుకుంటుండడంతో అతని భార్య ఉమా పార్వతి ప్రశ్నించగా పురుగుల మందు తాగినట్లు చెప్పాడు. దీంతో అతనిని హుటాహుటీన భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 11 గంటలకు మృతి చెందాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఏఎస్సై ఎ.సూర్యనారాయణ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: భీమవరం మండలం గొల్లవానితిప్ప విద్యుత్ ఉప కేంద్ర పరిధిలో 11 కేవీ లైన్లు మరమ్మతుల నిమిత్తం బుధవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ మంగళవారం తెలిపారు. గూట్లపాడు, కొత్తపూసలమర్రు, దొంగపిండి గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అన్నదానం భగవత్ సేవే



అన్నం మహా నివేదనకు హారతి ఇస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): శ్రీహనుమద్ వార్షిక మహోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం స్థానిక మారుతి టాకీస్ సెంటర్‌లోని దాసాంజనేయ స్వామివారి దేవస్థానంలో భారీ అన్న సమారాధన ఏర్పాటుచేశారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హారతులిచ్చి ప్రారంభించారు. అన్ని దానాలకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, భగవంతుని కార్యక్రమాల్లో అన్నదానం నిర్వహించడం భగవత్ సేవతో సమానమని అన్నారు. వేలాది మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. అర్చకులు ఘంటసాల భాస్కర శర్మ స్వామివారికి పూజలు చేసి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.

వీరవాసరంలో 'బేటీ పఢావో బేటీ బచావో'



బేటీ పఢావో బేటీ బచావో నిర్వహిస్తున్న దృశ్యం

వీరవాసరం: ఆడపిల్లలను సమాజంలో విద్యకు దగ్గర చేస్తూ, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యులు సత్యనారాయణ రాజు అన్నారు. వీరవాసరం పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన బేటీ పఢావో బేటీ బచావో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ 200 ఐరన్ మాత్రలు, రెండు టీటీ ఇంజక్షన్లను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సీహెచ్‌ఓ ఎ.దేవదాసు, కె.రాహేలమ్మ, ఎ.సుజాత, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు తరుణ్ ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: నన్నయ్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో నరసాపురం వైఎన్ కళాశాలలో నిర్వహించిన క్రికెట్ మెన్స్ టీం సెలక్షన్స్‌లో పట్టణ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి పి తరుణ్ ప్రతిభచూపి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో తరుణ్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. తరుణ్ ఈ నెల 7న చెన్నైలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడనున్నట్లు తెలిపారు.